## అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం

కంది, మార్చి 1 : కంది 12వ వార్డులో శుక్రవారం ఎంపీపీ సరళా పుల్లారెడ్డి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రా రంభించారు. రూ. 10లక్షల ప్రత్యేక నిధులతో అండర్ డ్రైనేజీ పనులు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ నాణ్యతతో కూడిన డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి పనులు పరుగులు పెట్టాయని, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లక్ష్మణ్ గౌడ్, ఆత్మక మిటీ మాజీ చైర్మన్ కృష్ణగౌడ్, మాజీ ఉప సర్పంచ్ ఖాజా ఖురేషీ, మాజీ వార్డు సభ్యులు ఆనంద్‌రావు, మురళీధర్ రెడ్డి, జంగయ్య, మహేందర్, గౌస్, రవికుమార్, నర్సింహులు, పంచాయతీ కార్యదర్శి విద్యాధర్‌గౌడ్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



అండర్ డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ సరళా పుల్లారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

## మహాశివరాత్రికి భస్మలింగం దర్శనం


సంగారెడ్డి, మార్చి 1 : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులకు దర్శనం కల్పించేందుకు జ్యోతిర్వాసు విద్యాపీఠంలో భస్మలింగాన్ని ఏర్పాటు చేస్తున్నామని విద్యాపీఠం వ్యవస్థాపకులు మహేశ్వర శర్మ సిద్ధాంతి తెలిపారు. శుక్రవారం ఫసల్‌వాది శివారులోని విద్యాపీఠం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో మహాశివరాత్రి ఏర్పాట్ల వివరాలను వివరించారు. అంతకు ముందు మహాశివరాత్రి పండుగ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ నెల 8న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులకు ఈసారి పండుగ వేడుకలకు భస్మలింగం దర్శన భాగ్యం కలిగిస్తున్నామన్నారు. 20.6అడుగుల భారీ భస్మలింగం ఏర్పాటు చేసి భక్తులకు దర్శనం కలిగిస్తామన్నారు. విద్యాపీఠం సభ్యులు ప్రశాంత్ కుమార్‌సంజయ్, లక్ష్మీనారాయణ, సత్యనారాయణ, నరేశ్‌కుమార్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మహేశ్వర శర్మ సిద్ధాంతి

## పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

ఝరాసంగం, మార్చి 1 : ఝరాసంగం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రతపై మండల వైద్యాధికారిణి డాక్టర్ రమ్య అవగాహన కల్పించారు. శుక్రవారం పా ఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయులు రాంచందర్ భీం వంశీ విద్యార్థులతో కలిసి దవాఖానను సందర్శించి కరిగిపోయే చెత్త, కరగని చెత్త పాఠ్యాంశాన్ని క్షేత్ర పర్యటనలో భాగంగా చెత్త బుట్టల వినియోగం, పరిసరాల పరిశుభ్రతను పాటించే పద్ధతులపై డాక్టర్‌ను కోరగా, వారు ప్రయోగాత్మకంగా చూపించి సంపూర్ణమైన అవగాహన కల్పించారు. కేసీఆర్ ప్రభుత్వం సరఫరా చేసిన రెండు రకాల చెత్త బుట్టలు తప్పకుండా ఉపయోగించాలని, లేనియెడల పరిసరాలు దుర్గంధం పేరుకుపోయి దోమ లు, ఈగలు, బ్యాక్టీరియాలు అభివృద్ధి చెంది వ్యాధుల బారిన పడతారని తెలిపారు.



చెత్త బుట్టల గురించి విద్యార్థులకు వివరిస్తున్న డాక్టర్ రమ్య

## మృతుల కుటుంబాలకు పరామర్శ

అందోల్, మార్చి 1: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకులను మాజీ కార్పొరేషన్ చైర్మన్ మఠం భిక్షపతి శుక్రవారం పరామర్శించారు. జోగిపేటకు చెందిన ముగ్గురు యువకులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి మృతుల కుటుంబాలను పరామర్శించి, ఆర్థికసాయం అందజేశారు. మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, కో-ఆప్షన్ సభ్యులు ఫైజల్, ఖలీల్, నాయకులు ఉన్నారు.



జోగిపేటలో మృతుల కుటుంబాలను పరామర్శిస్తున్న భిక్షపతి

## బహిరంగ సభను విజయవంతం చేయాలి

న్యాల్‌కల్, మార్చి 1 : ప్రధాని నరేంద్రమోదీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీజేపీ జిల్లా కార్యదర్శి జగన్నాథ్, మండలాధ్యక్షుడు ఓంకర్ యాదవ్ కోరారు. శుక్రవారం మండలంలోని ముంగి ఆదిలక్ష్మి ఆశ్రమంలో ఏర్పాటు చేసిన మండల కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడారు. ఈ నెల 5న సంగారెడ్డికి నరేంద్రమోదీ చేతుల మీదుగా పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి విచ్చేయనున్నారు. ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసీ శివాజీపాటిల్, జిల్లా నాయకులు ఈరన్న, మండల నాయకులు ఏక్‌నాథ్‌పాటిల్, శ్రీనివాస్‌రెడ్డి, పవన్ మహారాజ్, మల్లేశం, దౌలప్ప, నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

## యాజమాన్య పద్ధతులతోనే అధిక దిగుబడి

న్యాల్‌కల్, మార్చి 1: నీటి సదుపాయం కలిగిన రైతులు సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించి చెరుకు పంటను సాగు చేస్తే అధిక దిగుబడులు సాధించేందుకు అవకాశం ఉంటుందని మండలంలోని బసంతపూర్ ప్రొఫెసర్ జయశంకర్ సార్ వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త, రాష్ట్ర చెరుకు అభివృద్ధి ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ విజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని హుస్సెల్లి గ్రామంలో గోదావరి గంగ షుగర్స్ లిమిటెడ్ పరిశ్రమ సౌజన్యంతో రైతులకు చెరుకు పంట సాగులో అనుసరించే యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్‌రెడ్డి, రైతులు శేఖర్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.



చెరుకు పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్త డాక్టర్ విజయ్ కుమార్



న్యాల్‌కల్ : ధరణి ప్రత్యేక శిబిరంలో దరఖాస్తులను పరిశీలిస్తున్న డిప్యూటీ తహసీల్దార్ రాజిరెడ్డి



సంగారెడ్డి : ఇస్మాయిల్‌ఖాన్‌పేటలో ధరణి దరఖాస్తులపై విచారణ చేస్తున్న ఆర్ఐ

# ధరణి దరఖాస్తుల పరిశీలన

- గ్రామాల్లో ధరణి ప్రత్యేక శిబిరాలు
- భూ సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు
- భూ సమస్యల దరఖాస్తుల స్వీకరణ

సంగారెడ్డి, మార్చి 1: ధరణి సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం శుక్రవారం నుంచి ఈ నెల 9వ తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేయాలని ఆదేశించిన విషయం తెలిసిందే. శుక్రవారం తహసీల్దార్ దేవాదాస్ ఒక బృందం, నాయబ్ తహసీల్దార్ మరో బృందం, ఆర్ఐ ఆధ్వర్యంలో బృందాలను ఏర్పాటు చేసుకుని గ్రామాలను విభజించి గ్రామీణ స్థాయిలో దరఖాస్తుల పరిశీలనకు అధికారు లు వెళ్లారు. మండలంలో ధరణిలో లోపాలపై రైతులు, బాధితులు 719మంది దరఖాస్తులు చేసుకున్నారని, వాటిపై పరిశీలనకు ప్రభుత్వం ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమాన్ని అమలు చేయడం తో అధికారులు గ్రామాల్లో పర్యటిస్తూ దరఖాస్తుల వివరాలను నమోదు చేస్తున్నారు. తొలి రోజు, 2న తహసీల్దార్ సంగారెడ్డి, 3,4,5న పోతిరెడ్డిపల్లి, 6,7,8న కొత్లాపూర్, 9న కల్వకుంట గ్రామాల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించనున్నారు. నాయబ్ తహసీల్దార్ 1, 2,3న కలబ్‌గూర్, 4, నాగాపూర్, 5న ఇరిగిపల్లి, 6,7న చింతల్‌పల్లి, 8,9 తేదీల్లో తాళ్లపల్లి గ్రామాల్లో దరఖాస్తులను పరిశీలించనున్నారు. మూడో టీం ఆర్ఐ బృందం 1,2,3 తేదీల్లో ఇస్మాయిల్‌ఖాన్‌పేట, 4,5.6న ఫసల్‌వాది, 7,8న మహ్మద్ షాపూర్, 9న కులబ్‌గూర్ గ్రామాల్లో దరఖాస్తులను పరిశీలించి ప్రభుత్వానికి నివేదికలు సమర్పించనున్నారు. జిల్లా స్థాయిలో కలెక్టర్ అధ్యక్షతనలో ధరణి దరఖాస్తులకు మోక్షం లభిస్తుందని బాధితులు సంతోషం వ్యక్తంచేస్తున్నారు.

**భూ సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు**

న్యాల్‌కల్, మార్చి 1: భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మండల తహసీల్దార్ భానుకిరణ్, డిప్యూటీ తహసీల్దార్ రాజిరెడ్డి అన్నారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కరించేందుకు మండలంలోని రేజింతల్, హుమ్నాపూర్, మల్కన్‌పాడ్ గ్రామాల్లో ప్రత్యేక శిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 9వ తేదీ వరకు మండలంలోని అన్ని మండలాల్లోని అన్ని గ్రామాల్లో ధరణి ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తున్నమన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ దుర్గయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

**ధరణి సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి**

మునిపల్లి, మార్చి 1: ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాల్లో ధరణి సదస్సులు ఈ నెల 1 నుంచి 9 వరకు నిర్వహించనున్నట్లు మునిపల్లి తహసీల్దార్ తెన్‌మోళి తెలిపారు. శుక్రవారం మండలంలోని మనుసాన్‌పల్లి, తాటిపల్లి, అల్లాపూర్ గ్రామాల్లో ధరణి సదస్సులు నిర్వహించారు.

ఈ సందర్భంగా తహసీల్దార్ మా ట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు మునిపల్లి మండలంలో మూడు బృందాలుగా ఏర్పడి గ్రామాల్లో ధరణి సదస్సు కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అధికారులు గ్రామాల్లో నిర్వహిస్తున్న ధరణి సదస్సు కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులకు భూములకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్నా ధరణి సదస్సులో అధికారుల దృష్టికి తీసుకువస్తే సమస్యలు పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో ఉప తహసీల్దార్ కృపనందం, ఆర్ఐ రవీందర్ తదితరులు ఉన్నారు.

# ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోవచ్చు

సంగారెడ్డి కలెక్టరేట్, మార్చి 1: ఇటీవల చేపట్టిన ప్రజాపాలనలో సేకరించిన కొందరి దరఖాస్తుల్లో సమాచారం, జిరాక్స్ కాపీలు లేవని, వాటిని త్వరలో ప్రారంభించనున్న ప్రజాపాలన సేవ కేంద్రాల్లో తిరిగి ఇవ్వవచ్చని, నూతన దరఖాస్తులు చేసుకోవచ్చని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్‌తో నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్‌లో సీఎస్ వెల్లడించారు. ఇదొక నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు. ఈ నెలలో మొత్తం పరీక్షలు ఉన్నాయని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ జిల్లాలోని మున్సిపాలిటీలు, ఎంపీడీవో కార్యాలయాల్లో త్వరలో ప్రజా పాలన సేవ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్ష కేంద్రాల్లోకి పోలీసు లు అనుమతించిన తర్వాతే అధికారులు, సిబ్బంది లోపలికి వెళ్లాలని సూచించారు. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని కలెక్టర్ స్పష్టం చేశా రు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో జడ్పీ సీఈ వో జానకీరెడ్డి, అదనపు ఎస్పీ సంజీవరావు, డీఈ వో గోవిందరామ్, డీఈవో వెంకటేశ్వర్లు, డీపీ వో సాయిబాబా, అధికారులు పాల్గొన్నారు.



వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**ప్రతి శుక్రవారం హేతుబద్ధీకరణ**

సంగారెడ్డి కలెక్టరేట్, మార్చి 1: ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు హేతుబద్ధీకరణ(రేషనలైజేషన్)ను ప్రతి శుక్రవారం నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వల్లూ

**కలెక్టర్ వల్లూరి క్రాంతి**

రు క్రాంతి స్పష్టం చేశారు. కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో శుక్రవారం హేతుబద్ధీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాంతాలు మారిన ఓటర్ల వివరాలు, డూప్లికేట్ ఓటర్ల వివరాలు, మరణించిన ఓటర్ల జాబితాను తన దృష్టికి తీసుకురావాలని రాజకీయ ప్రతినిధులకు సూచించారు. ప్రత్యేకంగా పరిశీలించి, విచారణ జరిపిస్తామన్నారు. స్వీప్ కార్యక్రమాలతో ఓటింగ్‌పై అవగాహన కార్యక్రమాలునిర్వహిస్తున్నామని చెప్పారు. పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ సదుపాయం, వృద్ధుకు, దివ్యాంగులకు ర్యాంపులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎండు గంజాయి పట్టివేత

పటాన్‌చెరు, మార్చి 1 : పటాన్‌చెరు ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలోని ముత్తంగి జాతీయ రహదారిపై ఎండు గంజాయిని రవాణా చేస్తున్న వ్యక్తిని జిల్లా ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ బృందం అధికారులు పట్టుకున్నారు. ఈ మేరకు ఉమ్మడి మెదక్ జిల్లా డిప్యూటీ కమిషనర్ హరికిషన్ విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. మహారాష్ట్ర సతారా జిల్లాకు చెందిన చంద్రకాంత్ కర్గే (36) శుక్రవారం ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలోని ముత్తంగి జాతీయ రహదారిపై బొలెరో వాహనంలో దాదాపు రూ. 45లక్షల విలువైన 220కిలోల ఎండు గంజాయి తరలిస్తుండగా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ అధికారులు అదుపులోకి తీసుకొని విచారించారు. మరో వ్యక్తి అమర్ సంజయ్ కావలే పరారయ్యాడు. అదుపులోకి తీసుకున్న నిందితుడిని రిమాండ్‌కు తరలించారు.

## గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

రామచంద్రాపురం, మార్చి 1: గంజాయి విక్రయిస్తున్న ఓవ్యక్తిని కొల్లూర్ పోలీసులు అరెస్టు చేసిన ఘటన గురువారం రాత్రి చోటు చేసుకుంది. కొల్లూర్ పోలీసుల కథనం ప్రకారం.. పటాన్‌చెరులోని ఓ కంపెనీలో పనిచేసే రాజు శ్రీకాకుళం నుంచి గంజాయి తెప్పించి స్నేహితుడు ఫిరోజ్ చేత విక్రయిస్తున్నాడు. గురువారం రాత్రి కొ ల్లూర్ ఓఆర్ఆర్ ఎగ్జిట్-2 వద్ద ఫిరోజ్ గంజాయి విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం రావడంతో వెంటనే అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి వద్ద నుంచి రెండు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈమేరకు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ రవీందర్ తెలిపారు.

## వైభవంగా కల్యాణం

బొల్లారం, మార్చి 1: మున్సిపాలిటీ పరిధిలోని బాలాజీ నగర్ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ 17వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో శుక్రవారం ప్రధాన ఘట్టం ఆవిష్కృతమైంది. ఆలయ కమిటీ సభ్యులు పట్టు వస్త్రాలను సమర్పించారు. కల్యాణం సందర్భంగా స్వామివారిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. మాజీ జడ్పీటీసీ బాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రవీందర్‌రెడ్డి ఉత్సవాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ చంద్రారెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

# సమన్వయంతో పనిచేయాలి



సర్వ సభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజీవ్‌రెడ్డి

నాగల్‌గిద్ద, మార్చి 1 : గ్రామ ప్రత్యేక అధికారులు సమన్వయంతో పని చేస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు మార్గం చూపాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పటోళ్ల సంజీవ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఎంపీపీ మోతిబాయి రాథోడ్ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో పాల్గొని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ రాజు రాథోడ్, వైస్ ఎంపీపీ పండరి యాదవ్, ఎంపీడీవో రాజేఖర్, తహసీల్దార్ శాబీనాబీ, ఎస్సై, సిద్ధిరాములు, అధికారులు పాల్గొన్నారు.

**గురుకుల పాఠశాల తనిఖీ**

నిజాంపేట్, మార్చి 1 : మండలంలోని బాచేపల్లిలో ఉన్న మహాత్మాజ్యోతిరావుపూలే బాలికల గురుకుల పాఠశాలను శుక్రవారం ఎమ్మెల్యే తనిఖీ చేశారు. అనంతరం జడ్పీపాఠశాల ప్రహరీ, సీసీరోడ్డు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు.

# పుట్టిన బిడ్డల రక్త నమూనాలను పరీక్షించాలి

**సంగారెడ్డి, మార్చి 1:** అప్పుడే పుట్టిన బిడ్డల రక్త నమూనాలను సేకరించి పరీక్షలు చేస్తే బిడ్డకు ఉన్న వ్యాధులు గుర్తించి చికిత్స చేసే అవకాశం కలుగుతుందని ఇన్‌చార్జి డీఎం అండ్ హెచ్‌వో ఇబ్రహీం సూచించారు. శుక్రవారం ప్రభుత్వ దవాఖానలోని నవజాత శిశువుల స్క్రీనింగ్ కార్యక్రమాన్ని ఇనిస్టిట్యూట్ ఆఫ్ జెనెటిక్స్ అండ్ దవాఖాన ఫర్ జెనెటిక్ డిసీజెస్ ఉస్మానియా యూనివర్సిటీ సహకారంతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇబ్రహీం మాట్లాడుతూ పుట్టుకతో వచ్చే ఆరోగ్య సమస్యలతో భవిష్యత్తులో చిన్నారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, బిడ్డ పుట్టిన 48 గంటల తర్వాత రక్త నమూనాలను సేకరించి పరీక్షకు పంపించి వ్యాధిని నిర్ధారించి చికిత్స ప్రారంభిస్తే అలాంటి రుగ్మతల నుంచి బిడ్డను రక్షించవచ్చాన్నారు. కార్యక్రమంలో దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ అనిల్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ శశాంక్ దేశ్‌పాండే, గైనకాలజిస్ట్, డాక్టర్లు రాధిక, షబ్బీర్, రామాంజనేయులు, వైద్య కళాశాల విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి డీఎం అండ్ హెచ్‌వో ఇబ్రహీం

# పాఠశాలల్లో మాక్ పోలింగ్



అందోల్ : పాఠశాలలో మాక్ పోలింగ్‌లో విద్యార్థులు



న్యాల్‌కల్ : హద్నూర్ పాఠశాలలో మాక్ పోలింగ్ ఓట్లు లెక్కిస్తున్న విద్యార్థులు

**ఎన్నికల విధానంపై విద్యార్థులకు అవగాహన కలిగించడానికి శుక్రవారం సంగారెడ్డి జిల్లాలోని వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయులు మాక్ పోలింగ్‌ను నిర్వహించారు. ఇందులో విద్యార్థులు పోలింగ్ అధికారులుగా వ్యవహరించి పోలింగ్ నిర్వహించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటుహక్కు ఒక వజ్రాయుధంగా పని చేస్తుందని ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కలిగించారు. - సంగారెడ్డి జిల్లా నెట్‌వర్క్, మార్చి 1**

## జీరో బిల్లులు రాకపోతే..

కంగ్టి, మార్చి 1: రేషన్‌కార్డు ఉండి జీరో బిల్లు రాకపోతే వారు వెంటనే స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, కరెంట్‌బిల్లులు అందజేయాలని కంగ్టి జూనియర్ లైన్‌మెన్ సంతోశ్‌గౌడ్ అన్నారు. శుక్రవారం కంగ్టిలో జీరోబిల్లులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్‌కార్డులు ఉన్నా కొందరికి జీరో బిల్లులు రావడం లేదన్నారు. జీరోబిల్లులు రానివారు మాత్రమే మరోమారు పత్రాలను అందజేయాలని సూచించారు.



కంగ్టిలో లబ్ధిదారుడికి జీరోబిల్లును అందజేస్తున్న విద్యుత్ సిబ్బంది

## గ్రామాల్లో రెవెన్యూ సభలు

కోహీర్, మార్చి 1: మండలంలోని చింతల్‌ఘాట్, కొత్తూర్, పర్సపల్లి గ్రామాల్లో శుక్రవారం రెవెన్యూ సభలను నిర్వహించారు. భూ సంబంధిత సమస్యలపై దరఖాస్తులు చేసుకొన్న రైతుల పొలాలకు వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో వారం రోజుల పాటు నిర్వహించే రెవెన్యూ సభలను వినియోగించుకోవాలని తహసీల్దార్ బాలశంకర్, ఆర్ఐ సత్యనారాయణ కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మల్లన్నపాటిల్, కార్యదర్శులు మహేశ్‌గౌడ్, ఖాదీర్, లవయ్య, రైతులు పాల్గొన్నారు.

## ఉపాధి పనుల పరిశీలన

కంగ్టి, మార్చి 1 : మండలంలోని దెగుల్‌వాడీలో కొనసాగుతున్న ఉపాధి పనులను కంగ్టి ఎంపీడీవో సత్తయ్య శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో రాళ్ల ఏరివేతతోపాటు రాతికట్టల నిర్మాణాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. జాబ్‌కార్డు ఉన్న ప్రతిఒక్కరికీ పని కల్పిస్తామని వెల్లడించారు. ఎంపీడీవో వెంట పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్‌అసిస్టెంట్, కూలీలు ఉన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం



సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ పుష్పానగేశ్

రామచంద్రాపురం, మార్చి 1: డివిజన్‌లోని ప్రతికాలనీలో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా ముందుకెళ్తున్నట్లు ఆర్సీపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పానగేశ్ అన్నారు. శుక్రవారం డివిజన్‌లోని శ్రీనివాస్‌నగర్‌కాలనీ 8వ బ్లాక్‌లో రూ. 40 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు కార్పొరేటర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ప్రతి కాలనీలో డ్రైనేజీ సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు. నూతన డ్రైనేజీ పైప్‌లైన్ల పనులు పూర్తయిన వెంటనే సీసీ రోడ్లు వేయిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో ఏఈ ప్రభు, అబ్దుల్ గఫార్, ఎర్రమల్లి, భాస్కర్, ప్రేమ్, మొయినుద్దీన్, మల్లేశ్, ఖాన్ ఉన్నారు.

## చెరువులు, కుంటల్లో ఆయిల్ బాల్స్ విడుదల

బొల్లారం, మార్చి 1: దోమల లార్వా వృద్ధి చెందకుండా మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు. కమిషనర్ మంగతాయారు ఆదేశాల మేరకు శుక్రవారం శానిటరీ ఇన్‌స్పెక్టర్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులు దామర చెరువు, కుంటల్లో ఆయిల్ బాల్స్ వేశారు. బీసీ కాలనీలోని ఓపెన్ మురుగు కాలువల్లో ఆయిల్ పిచికారీ చేశారు. ఇంటి చుట్టు పరిసరాల పరిశుభ్రత పాటించాలని స్థానికులకు శానిటరీ ఇన్‌స్పెక్టర్‌కు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులు స్థానికులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

It is Inform to General Public that my client Rumanla Amrutha W/o. Late Rumnla Chinna Krishna Aged 50 Years, Occ:House Hold R/o H.No. 4-3-28, Old Street, Sadasivpet town and Mandal, Sangareddy Dist He is Having Ancestral Property House Bearing No. 4-3-28, Admeasuring 70.00 Sq. yards Situated at Old Street, Sadasivpet town and Mandal, Sangareddy Dist in the name Late Rumanla Balalingam and the said Late Rumanla Bala lingam was my client's Great Great elder Grand Father, any-body having Objections kindly Approach My Client or me within 15 days from the date of Publication.

**Sd/- MD. Zulfikar Hussain**
Advocate
Enrolment No. TS/465/2007
4-8-92, Sadasivpet,
Sangareddy Dist.
Cell: 9440206272, 9346680865